RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 299 పేజీలు - 08 ఆదివారం 21 సెప్టెంబర్ 2025

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

### - బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

## ఐదేళ్లలో కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు-చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క మిగతా2లో...



## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

### కోర్టు భవనాలు, మౌలిక వసతులపై చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పు

- అదే మనకు అతిపెద్ద శత్రువు
- విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



**తొలి అక్షరం/గాంధీనగర్, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను మిగతా2లో...

## దిగ్గజ సంస్థలకు

# శరాఘాతం

ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ




## యువత ఆకాంక్షలు విస్మరిస్తే

# తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక






## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం మిగతా2లో...

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్‌ను భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి చేసిన సేవలను గుర్తించి మోహన్ లాల్‌ను దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారానికి కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే మిగతా2లో...

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు




## రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** రాష్ట్రంలో 9 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం రద్దు చేసింది. రాష్ట్రంలో నమోదైన 9 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను(రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీ.. ఆర్‌యుపిపి) రద్దు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. చట్టపరమైన నిబంధనలు పాటించకపోవడంతో డీలిస్టింగ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పార్టీలన్నీ నమోదు అయినప్పటికీ గుర్తింపు పొందలేదని, ప్రజాస్వామ్య ప్రతినిధుల చట్టం- 1951 ప్రకారం తప్పనిసరి నివేదికలు, లెక్కలు సమర్పించక పోవడంతో ఎన్నికల సంఘం వాటిని రద్దు చేసిందని సుదర్శన్ రెడ్డి వివరించారు. రద్దయిన పార్టీలు ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి,

మిగతా2లో...

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించు కొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైం దని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# దిగ్గజ సంస్థలకు శరాఘాతం

- ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ

**తొలి అక్షరం/వాషింగ్టన్, సెప్టెంబర్ 20:** హెచ్-1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్-1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. ఇన్ఫోసిస్, విప్రో, -టె-క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి.ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ- కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శుభకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డు అందుకోనున్నారు. సెప్టెంబర్ 23న 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో మోహన్ లాల్‌ను సైతం భారత ప్రభుత్వం దాదాసాహెబ్ పురస్కారంతో సత్కరించబోతోంది. ఇక నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా మలయాళ చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు మోహన్ లాల్. ఆయన గత ఏడాది 'బారోజ్' మూవీతో దర్శకుడిగా మారారు. దీనిని త్రీడీలో ఆయన తెరకెక్కించారు. 'ఎంపురాన్' లాంటి భారీ యాక్షన్ సినిమాలనే కాకుండా%®% 'తుడరుమ్' లాంటి మీడియం బడ్జెట్ చిత్రంలోనూ ఆయన నటించారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప'లోనూ మోహన్ లాల్ అతిథి పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ' దీపావళికి వివిధ భాషల్లో విడుదల కానుంది. అదేవిధంగా మోహన్‌లాల్ నటిస్తున్న పేట్రియాట్ మూవీ సెట్స్‌పై ఉండగా, 'దృశ్యం -3' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను జరుపుకుంటోంది. ఇక మోహన్‌లాల్ ఇప్పటివరకు 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. పలుసార్లు ఫిలింఫేర్ అవార్డులు, కేరళ రాష్ట్ర అవార్డులను ఆయన దక్కించుకున్నారు. సినీ రంగానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులను మోహన్‌లాల్‌కు అందజేసింది. ఇప్పుడు అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఆయనను ఎంపికచేశారు.

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించనుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

# రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాకు చెందినది. ఈ పార్టీలను రద్దు చేసినట్లుగా జిహెచ్‌ఎంసి కమిషనర్ హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారితోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించామని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఒబిసి పార్టీ, బిసి భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి.**10 పార్టీలకు నోటీసులు.. గుర్తింపు రద్దు హెచ్చరిక** రాష్ట్రంలో నమోదైన 10 గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు(ఆర్‌యుపిపి) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. సెప్టెంబర్ 19న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను నోటీసులు అందజేయాలని, జాతీయ-స్థానిక పత్రికలలో ప్రచురణతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్దిష్ట ఫార్మాట్‌లో సవివరమైన నివేదికలు తయారు చేసి, ఈ పార్టీలు కొనసాగించాలా లేదా గుర్తింపు రద్దు చేయాలా అన్న దానిపై స్పష్టమైన సిఫారసులు ఇవ్వాలని సిఇఒ ఆదేశించారు. **నోటీసులు అందుకున్న పార్టీలు** బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్),ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట),జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్),జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),మజ్లిస్ మార్కజ్- ఏ-సియాసీ పార్టీ (హైదరాబాద్),నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్),న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి),ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),శ్రమజీవి పార్టీ (మేడ్చల్-మల్కాజిగిరి),తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ)

# ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్‌ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే**
**ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా**
**ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే**
**రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే**
**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్‌ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమ వుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వ రు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

**ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపో యిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

# ఎంజీఎంలో బతుకమ్మ పండుగ సంబురాలు




తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వ పండుగ బతుకమ్మను ఉద్దేశించి సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3వ వరకు 13 రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ నందు విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను తయారుచేసి కోలాటాలతో, చప్పట్లతో, ఉయ్యాల పాటలతో ఉపాధ్యాయినిలు విద్యార్థులతో మమేకమై బతుకమ్మ చరిత్రను, ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ ఉత్సాహం కేరింతలతో, కోలాహలం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... ఈ యావత్ ప్రపంచంలో ప్రకృతిని, పూలను ఆరాధించే ఏకైక పండుగను తెలంగాణ ప్రజలు మాత్రమే కలిగి ఉన్నారని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ మరియు ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు ,భక్తి, భయం కలగలిసిన పండుగ అని ఎన్నో శతాబ్దాలుగా ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఆశ్వీయుజ మాసంలో పూలు వికసించి జలవనరులు సమృద్ధిగా పొంగి భూమితో, జలంతో మానవ అనుబంధాన్ని సంబురంగా జరుపుకోబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్‌లో సీట్ సాధించిన ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని



తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 20: మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలత దంపతుల కూతురు బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్వాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించి మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకొచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు అభినందించారు ఇలాగే ప్రతి విద్యార్థిని కష్టపడి జీవితంలో తమ లక్ష్యాల్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్, టీచర్స్, తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

# ఘనంగా గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 20: మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. హయ్యర్ స్కూల్ క్యాంపస్ నుండి బతుకమ్మలను విద్యార్థినిలు అందంగా పేర్చుకొని ర్యాలీగా బస్టాండ్ సెంటర్ నుండి మినీ స్కూల్ క్యాంపస్ కు చేరుకున్నారు.. విద్యార్థినిలు డిజె పాటలతో నృత్యాలు చేశారు..అనంతరం కరస్పాండెంట్ కాలు నాయక్ మాట్లాడుతూ విజయదశమి పండుగను తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ఘనంగానిర్వహించుకుంటారని, ప్రత్యేకంగా విజయదశమి పండుగతో పాటుగా బతుకమ్మ పండుగను మహిళలు భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా కొలుచుకుంటారన్నారు.పూలను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. విజయదశమి ని ఆనందోత్సవాల నడుమ కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని మహిళా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.డైరెక్టర్ అఫ్జల్ మాట్లాడుతూ గ్లోబల్ కేరళ మోడల్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నామని, బతుకమ్మ పండుగను మహిళలు ప్రత్యేకంగా పూజించుకుంటారన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా విద్యలో కూడా గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ మంచి ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. కరస్పాండెంట్ జరుపుల కాలు నాయక్, డైరెక్టర్ ఎస్.కె అఫ్జల్,ప్రిన్సిపాల్ బెన్నీ థామస్,బిజ్జు జోసెఫ్,టీచర్ లు సురేష్,సనూప్ జోసెఫ్,ఎస్.కె సుభాన్,రామారావు,శ్రావణి,అప్సర, హరీతా,వర్షిత,శ్రీలక్ష్మి,నాగయ్య, ఉమా,మినీ బెన్నీ, స్వప్న,మైథిలి, షహీన్,సీమ,సన,సురేష్,మోమిన్, యాకుబ్,విద్యార్థిని,విద్యార్థులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# చిన్నప్పటి నుండి పిల్లలకు విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలి

- ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి
- భక్తి శ్రద్ధలతో బతుకమ్మను జరుపుకున్న శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ విద్యార్థులు





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని భాగ్యనగర్ కాలనీ లో గల శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యర్యంలో స్కూల్ లో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటిషన్ లో పాల్గొని డ్రాయింగ్ వేశారు. అలాగే రంగురంగుల పువ్వులతో బతుకమ్మ లను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలకు, విద్యార్థులకు భారతీయ సంస్కృతి,సాంప్రదాయం అలవర్చుకోవాలనే ఉద్దేశం తో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థులలో మేధస్సు వెలికితీయాలని వారితో డ్రాయింగ్ కాంపిటిషన్ చేయించడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ పెర్చే పోటిల్లో రక్షిత మొదటి బహుమతి, శ్రీలక్ష్మి రెండవ బహుమతి తేజస్విని మూడవ బహుమతి పొందారు. అలాగే డ్రాయింగ్ లో విద్యశ్రీ మొదటి బహుమతి, నిహారిక రెండవ బహుమతి మరియు మూడవ బహుమతి సౌజన్య గెలుపొందారు. ప్రత్యేక బహుమతులు దినేష్ గెలుపొందారు.ఈ కార్యక్రమాలలో స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన యోగా సర్టిఫికెట్ కోర్స్




తొలి అక్షరం/నర్సంపేట సెప్టెంబర్ 20: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత 30 రోజులుగా కొనసాగుతున్న యోగా సర్టిఫికెట్ కోర్స్ ముగింపు సమావేశం శనివారం కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా రాజనీతి శాస్త్రం విభాగం అధిపతి ఎస్ కమలాకర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ యోగ శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఈ 30 రోజులలో నేర్చుకున్న విద్యను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని తెలియజేశారు. యోగశిక్షకుడు రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి ఎస్ కమలాకర్ మాట్లాడుతూ 30 రోజుల్లో విద్యార్థులు కనబరిచిన ఆసక్తి, నిష్ట వారికి యోగ పై ఉన్న మక్కువను తెలియజేసిందని అభినందిస్తూ పూర్తి చేసిన విద్యార్థులందరికీ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కుటీర నిర్మాణ పనులకు రెండు లక్షల ఆర్థిక సాయం: జయ ప్రకాష్







తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 20: నరసింహులపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో జరుగుతున్న శ్రీ హరిహరసూతిని అయ్యప్ప స్వామి కుటీర నిర్మాణం పనులను పరిశీలించిన అధ్యక్షుడు ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్.ఉపాధ్యక్షులు అయ్యప్ప స్వామి దేవాలయం కాటేదాన్ రాజేంద్రనగర్ జిల్లా రంగారెడ్డికి చెందిన సంకూరి జయ ప్రకాష్ రెండు లక్షల చెక్కును అందజేశారు ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన చిన్న తిరుపతిగా పేరు గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మ ఆలయం లో డప్పువాయిద్యాల మధ్య ప్రధాన అర్చకులు శ్రీ నందనా చార్యులు. రాంబాబు వేద మంత్రోచ్చరణలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అయ్యప్ప భక్త మండలి సభ్యులు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప కుటీర నిర్మణానికి రూ. 1,08,000, మండలి కాలంలో అయ్యప్ప మాలధారులకు 41 రోజులకు నిత్యా అన్నదానానికీ .1,00,116 .మొత్తం 2,08,116 అయ్యప్ప భక్త మండలికి శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అందజేశారు. పగిడి మర్రి సూర్యనారాయణ సీనియర్ పాత్రికేయులు అయ్యప్ప కుటీర నిర్మాణానికి 75,116. చెక్కుల రూపంలో నర్సింహులపేట నివాసీ ఎనగండ్ల కృష్ణారెడ్డి సమక్షంలో అందజేశారు. వారిద్దరికీ, కుటుంబ సభ్యులను ఆయూరారోగ్యాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహాస్వామి, హరిహార పుత్రుడు అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారి వృత్తి, వ్యాపారాలు దిన దినాభివృద్ధీ చెందాలని నర్సింహులపేట అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మీకు రుణపడి ఉంటామని అన్నారు అయ్యప్ప భక్త బృందానికి వెనుకుండి నడిపించిన ఎనగండ్ల క్రిష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారుఈ సహకరించిన భక్త భృందం సభ్యులు, అయ్యప్ప మాలధారులు, గ్రామస్థులందరికీ, అయ్యప్ప భక్త మండలి నర్సింహులపేట తరుపున పేరు పేరున కృతజ్ఞతభినందనల తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త మండలిసభ్యులు సిహెచ్ విక్రమ్ కల్లెడ మధు కల్లెడ రమేష్ ఏరా నాకు రమేష్ మార్క శేఖర్ బండి రమేష్ గణేష్ యాదగిరి మంచాల వేణు గూడూరు కనకం నరసయ్య శ్రీను ఎర్ర నరసయ్య మొగల గాని యాదగిరి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు పత్రికగా బతుకమ్మ వేడుకలు

- ఘనంగా ఇండియన్ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఇండియన్ హైట్స్ పాఠశాలలో ఘనంగా జరిపారు. చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థినులు సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ చుట్టూ తిరిగారు. పూల పరిమళాలతో నిండిన ఆవరణలో ఆనందోత్సాహాలు ఉరకలెత్తాయి.చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని మాట్లాడుతూ...పాఠశాల అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, మన సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువలను పిల్లల్లో నాటే ప్రేరణ స్థలంగా ఉండాలి.విద్యతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు పరిచయం చేయడం ద్వారా వారిలో సమాజంపై అవగాహన పెంపొందుతుందన్నారు.బతుకమ్మ వేడు కలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ ఆటలు, పాటలు ప్రదర్శించారు.అనంతరం ఉత్తమంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ సతీమణి ద్రాక్షాయిని బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. సంప్రదాయాల పరిరక్షణలో పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమని ఉపాధ్యాయులు అన్నారు.పల్లెల గుండెల్లో పుట్టిన బతుకమ్మ పండుగను పట్టణంలోనూ, పాఠశాలలోనూ ఘనంగా జరపడం ద్వారా విద్యార్థులు సంస్కృతికి అద్దం పట్టారని తల్లిదండ్రులు ప్రశంసించారు. డైరెక్టర్స్ మహేష్, విశ్వేశ్వర, జగదీశ్వర్ మరియుపాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాల్గొన్నారు.



# దంతాలపల్లి పీహెచ్సీలో గర్భిణీలకు వైద్య శిబిరం



తొలి అక్షరం/దంతాలపల్లి 20: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భిణీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి కవిత మాట్లాడుతూ గర్భిణీ మహిళలు సుఖ ప్రసాదం కోసం పిహెచ్సికి రావాలన్నారు ప్రతి నెల చెకప్ కోసం తప్పనిసరిగా ఏఎన్ఎంల సహకారం తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని సబ్ సెంటర్లో పనిచేసే ఏ యూనియన్లు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహనము ప్రజలకు కల్పించాలని సూచించారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



తొలి అక్షరం/దంతాలపల్లి 20: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం బతుకమ్మ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడి ప్రత్యేక నృత్యాలను చేసి పలువురుని ఆకర్షింప చేశారు.

# ప్రొబెల్ మోడల్ హైస్కూల్లో పూల జాతర




తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ వేడుకలు పాఠశాల ఆవరణలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థి నులు, తల్లితండ్రులు వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా పాఠశా ల వీధుల గుండా డప్పు చప్పులతో ఊరేగింపుగా విద్యార్థినిలు పాఠశాలలోకి ప్రవేశించి అనంతరం బతుకమ్మ పాటలతో పాఠశాల ఆదరణ చుట్టుపక్క వీధులు లలో హెూరెత్తించారు.

# ముందస్తుగా సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

### గుగులోత్ అర్జున్ నాయక్ ప్రధానోపాధ్యాయులు



తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 20: మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ కార్యక్రమంలో సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని, సంస్కృతి సంప్రదాయాలను పూజించే రాష్ట్రం తెలంగాణది అని అన్నారు పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,బి.వెంకటేశ్వరరావు, సందీప్,కవిత, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ మల్లిఖార్జున్‌కి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శ

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడిన షాద్ నగర్‌కి చెందిన cmytv రిపోర్టర్ మల్లిఖార్జున్‌ని ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో కలిసి పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు. ప్రమాదం గల వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని కోరారు. గాయం నుండి త్వరగాకోలుకొనితిరిగితన వృత్తిలో రాణించాలని ఆకాంక్షించారు.



## మృతదేహానికి నివాళులు అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 20:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండా లో భూక్య హరిలాల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు స్వర్గస్తులైనారు వెంటనే విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ మంత్రి రెడ్యానాయక్ వారి నివాసానికి విచ్చేసి వారి భౌతికాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబానికి అండగా ఉంటాం అన్నారు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యానాయక్ గుగులోత్ లాల్ సింగ్ మంగీలాల్ బద్రు భూక్యా లింగ్యా ధారావత్ నగేష్ భూక్యా కోక్యా పూల్ సింగ్ రెడ్డి పాల్గొన్నారు

## ఎస్ఆర్డిజి స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**హాజరైన జోనల్ ఇన్చార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ**



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 20:** తెలంగాణ సంస్కృత వారసత్వానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను మిర్యాలగూడ లోనే ఎస్ఆర్డిజి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాంప్రదాయ చిహ్నమైన బతుకమ్మ పండుగ విశిష్ట వివరించడం జరిగింది.జోనల్ ఇన్చార్జి స్నేహలత, ప్రిన్సి పాల్ జానీ, ఉపాధ్యాయ బృందం, వారి తల్లిదండ్రులు ఉత్సా హంగా పాల్గొన్నారు. విద్యార్థులు వారి ఆటపాటలతో అలరించారు.

## క్రిష్ణవేణిలో బతుకమ్మ వేడుకలు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు రంగు రంగుల పూలను సేకరించి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ లను పేర్చారు. పసుపు కుంకుమలతో గౌరమ్మ ను అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి, మహిళ ఉపాధ్యాయులు ఉమారాణి, పూనం దాస్, వినోద, మహాలక్ష్మీ, లక్ష్మీదేవీ, లావణ్య, విజయలక్ష్మి, కరుణ, మమత, శైలజ, చైతన్య, సంధ్య, శ్రావణి, మాధవి, పి. లావణ్య, కళ్యాణి, ఎస్. ఉమారాణి, కవిత, బి.మమత, శ్వేత, రేణుక, సరిత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు ......



**తొలి అక్షరం: యాదాద్రి వలిగొండ, సెప్టెంబర్, 20:** వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ నందు ముందస్తు సంబరాలు చేసుకున్నారు.ముఖ్యఅతిథిగా మండల అధికారి సుంకోజు భాస్కర చారి పాల్గొని మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకు నేర్పిన అమ్మ అని అర్థం ప్రపంచంలో ఏ దేశంలో చేసుకోని పండుగ మన రాష్ట్రంలో జరుపుకుంటాం, తీరొక్క పూలను తెచ్చి పేర్చి భక్తితో పూజిస్తాము ప్రతి మహిళ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగ అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ , పడమటి మురళీధర్ రెడ్డి , కొంతం బిక్షపతి , పాలకూర్ల వెంకటేశం స్వామి రాజు, బిమిడి కవిత, జక్క నవీన్, స్వామి రమేష్, రెబ్బ, సాయి తేజ సుదీర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...



# పేదలకు వరం సీఎం సహాయనిధి

- ఆపదలో అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రతి అర్హుడి ఇంటికీ చేరుతున్న సహాయనిది చెక్కులు.
- ప్రజల కష్టాలను తగ్గించడమే లక్ష్యం సహాయ ఉద్దేశం
- డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/చిన్నగూడూరు, సెప్టెంబర్ 20:** చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ శనివారం ఘనంగా జరిగింది. ప్రభుత్ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఉగ్గంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండ్ల భద్రయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోర్నకల్ బాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుణిగంటి కమలాకర్ మాట్లాడుతూ పేదల ఆపదలో అండగా నిలిచే పథకం సీఎం సహాయనిధి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి అర్హుడికి ఈ సహాయం చేరడం కాంగ్రెస్ ప్రభుత్వ హృదయాన్ని చూపిస్తుంది అని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు ఉపశమనం కలిగించే విధంగా ఈ పథకం అమలవుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రభుత్వ ధ్యేయం అని కమలాకర్ అన్నారు. లబ్ధిదారులు సీఎం సహాయనిధి అందినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మా సమస్య సమయంలో అండగా నిలిచినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి కృతజ్ఞతలు అని అభినందనలు లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పట్ల రవి కిరణ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూఖ్య వెంకన్న, జిల్లా నాయకులు మురళీధర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దాసరి రాజు ముదిరాజ్, గ్రామ ఉపాధ్యక్షులు ధరంసోత్ మేఘ్య నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బర్తాపురం యాకన్న, సీనియర్ నాయకులు ధరంసోత్ నాగ్య, బీసు యాకన్న, దారమల్ల వెంకన్న,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షధ్వానాలతో నాయకులను ఆహ్వానించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

## నీర్నంల మాజీ సర్పంచ్ నోముల మారన్న సేవలు మరువలేనివి: దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** రామన్న పేట మండలం నీరునేముల గ్రామానికి చెందిన మాజీ ZPTC నోముల పద్మ భర్త మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నోముల మారయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతరం మాట్లాడుతూ నోముల మారన్న 1981 వ సంవత్సరంలో గ్రామానికిసర్పంచ్ గా ఎన్నికై 1985 వరకు సేవలు అందించారు అనంతరం 1985 నుంచి 1995 వరకు 14 సంవత్సరాలు గ్రామానికి అనేక సేవలు చేసినారు తర్వాత కాలంలో రామన్నపేట జడ్పిటిసి గా బాధ్యతలు నిర్వహించినారు ఆయన రామన్నపేట ప్రాంతానికి తన సేవలు అందించారని తెలిపినారు ఈ కార్యక్రమంలో సంగ్యం సుదర్శన్, సల్ల సత్య ప్రకాష్, మంగినపల్లి కొండల్ రెడ్డి, ఆవుల పర్వతాలు, ఆర్. యాదయ్య, ఎన్ యాదయ్య, శివ, విజయ్, నరసింహ, రమేష్, నరేందర్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రానున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కళాశాల సాంస్కృతిక శాఖ, వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ (డబ్ల్యూ.ఇ.సి.)ల సంయుక్త ఆధ్వర్యంలో 'బతుకమ్మ పండుగ'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముందు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.కమల విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో ప్రకృతి దేవతను ఆరాధించే తెలంగాణ సంస్కృతిలో భాగమైన ఈ పండుగ ప్రపంచంలోనే అరుదైన పూల పండుగగా అభివర్ణించారు. సాంస్కృతిక శాఖ కన్వీనర్ డా.ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రకృతిలో కొత్త ఋతువుకు స్వాగతం పలకడంలో భాగంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటామని, ఇది తెలంగాణ సంస్కృతిలో ముఖ్య భాగమైనదని వివరించారు. డబ్ల్యూ.ఇ.సి. కన్వీనర్ జి.విజయ జ్యోతి సూచనల మేరకు కళాశాల అన్ని తరగతుల నుండి పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, అకడమిక్ కోఆర్డినేటర్ డా.సి.శాంతి,ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డి.దేవయ్య, అధ్యాపకులు డా.జయ కాగడ, పి.సత్యనారాయణ, అనురాధ, యాదయ్య, కె.కృష్ణవేణి, సుష్మిత, అరుణ, చామంతి, వి.సందీప్ , ఎస్.మురళి, ఫిజికల్ డైరెక్టర్ డా.ఎస్.నదీరా బేగంలతో పాటు అందరు అధ్యాపకులు, విద్యార్థులు మిక్కిలి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటీవల స్థానిక ఎం.ఎల్.ఏ. నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో షాద్ నగర్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుపొందిన సందర్భంగా అధ్యాపకులు వారికి అభినందనలు తెలిపారు. కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య కూతురు పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి





**పెద్దవంగర సెప్టెంబర్ 20 (తొలి అక్షరం):** మండలం లోని గంట్లకుంటా గ్రామంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య కూతురు పుష్పలంకరణ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించి, ఆ చిన్నారి భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో సాంప్రదాయ పద్ధతిలో పుష్పలంకరణ జరిపి ఆనందంగా వేడుకను నిర్వహించారు.ఝన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ బంధాలను, సాంప్రదాయ విలువలను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని, అలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. సమాజ అభివృద్ధి కోసం యువత, మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ముద్దసాని సురేష్.ఉపాధ్యక్షులు, రంగు మురళి. ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. ఎండి. మక్తర్ పాషా. బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారామ్ నాయక్.ఎ ఎం సి డైరెక్టర్ గోపాల్ నాయక్. సీనియర్ నాయకులు మెట్టు నాగేష్. బానోత్ వెంకన్న. అనుబంధ సంఘ నాయకులు, గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)
- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలకు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపినారు బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు చాలా గొప్ప పండుగని ఆడపడుచులు అందరూ కలిసి తమకు ఇష్టమైన గౌరమ్మ తల్లి పాటలు పాడుతూ ఆ బతుకమ్మ తల్లిని మనస్ఫూర్తిగా కొలుస్తారు గ్రామంలో ఉన్న ప్రజలు చాలా ఆనందంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ బతుకమ్మ తల్లిని కొలుస్తారు ఇంత గొప్ప పండుగ అయిన బతుకమ్మ తల్లి పండుగను యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలు మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల.మల్లేష్ గౌడ్ కట్టెకోల హనుమంతు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 20:** షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ లో నేడు బతుకమ్మ పండుగను విద్యార్థినులు మ రియు పాఠశాల ఉపాధ్యాయినులు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా పండుగ విశిష్ఠత ను తెలియ పరుస్తూ బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ లేదా ఎంగిలి పూల బతుకమ్మ పండుగ అమావాస్య రోజు నుండి ఆరంభం అవుతుందని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు. అని తెలియ పరచారు. విద్యార్థులకు బతుకమ్మ పేర్చే పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ,వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తి తో పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నక్కల గుట్ట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బానోత్ రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్న పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,పెద్దకోర్పొ ల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి యాదగిరి, నక్కలగుట్ట కాంగ్రెస్ నాయకులు కొర్ర శీను తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 25 వేల నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా మొయినాబాద్ ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది మొయినాబాద్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు గజవాడ నరసింహులు షాద్నగర్ వాసి ప్రముఖ వ్యాపారవేత్త 25 వేల రూపాయలు సామాగ్రికి వాగ్దానం చేయడం జరిగింది మరియు మొయినాబాద్ మండలం చిన్న మంగళారం గ్రామంలో ఉన్నత పాఠశాల లో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఉన్నత పాఠశాల కు సామాగ్రి కి పదివేల రూపాయల షాద్నగర్ వ్యాపారవేత గజవాడ నరసింహులు వాగ్దానం చేయడం జరిగింది మరియు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా సామాగ్రికి 10000 రూపాయల వాగ్దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా మాట్లాడుతూ మండలంలోని మొయినాబాద్ మరియు చిన్న మంగళారం పాఠశాలలో బుక్స్ పంపిణీ చేయడం మరియు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 25వేల నోట్ బుక్స్ లో భాగంగా ఈ గ్రామాల్లో చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల అధ్యక్షులు కార్యదర్శులు మరియు అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా మాజీ అధ్యక్షులు అన్మారి మురళి గుప్తా సామాజిక కార్యకర్త నీల రవీందర్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ రంగారెడ్డి జిల్లా మలిపెద్ది శ్రీనివాస్ మొయినాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడం విశ్వనాథ్, ఉపాధ్యక్షులుఅధ్యక్షులు నాచం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వీరేందర్, సత్యనారాయణ సాంబశివుడు నవీన్ కుమార్ నరేష్ శ్రీనాథ్ శ్రవణ్ కుమార్ అశోక్, ఆనంద్ రవీందర్, రవీందర్, లింగం, సంతోష్ పాండు, చంద్రయ్య వెంకటేశం భువనేశ్వర్,,తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామాభివృద్ధిలో వెనుకబాటు

### మల్లాపురం గ్రామ తాజామాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో విలేకరుల సమావేశంలో మాజీతాజా ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గ్రామాభివృద్ధి వెనకబడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుల అవగాహన లేని నిర్ణయాల వల్ల గ్రామం వెనుకబాటులో ఉంది. గ్రామాల్లో ప్రస్తుతం ప్రత్యేక అధికారి పాలనలో ఉంది. కావున అధికార పార్టీ నాయకులు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే నాయకుడే అధికార పార్టీలో లేక పోయాడు. ఇప్పటి వరకు ప్రజా పాలనలో గ్రామ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులలో ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలకు అందటం లేదు. గత ప్రభుత్వంలో చేపట్టిన పనులను పక్కనపెట్టి ఇష్టారాజ్యగా అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కాంగ్రెస్ తాపీ మేస్త్రీలకే నిర్మాణ పనులు అప్పజెప్పడం మిగతా మేస్త్రీలపై కక్ష సాధింపు మానుకోవాలి. బతుకమ్మ పండుగకైనా ఎన్నికలలో ఇచ్చిన హామీ మహాలక్ష్మి 2500 నాణ్యమైన 2 బతుకమ్మ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తీయడం యావత్ తెలంగాణ ఆడపడుచులను అవమానించినట్టుగా ఉంది అని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కారింగుల కిష్టయ్య,కర్రె చంద్రశేఖర్,పారుపల్లి మైసిరెడ్డి,కర్రే లింగస్వామి,ఒగ్గు ఉపేందర్,పుచ్చుల మారయ్య, మోటే శేఖర్,కర్రె చింటూ,ఇండ్ల ప్రసాద్,ఓరిగంటి శ్రీధర చారి, గవ్వల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ వితంతు ఒంటరి మహిళ గీత నేత కార్మికుల చేయూత పెన్షనుదారుల పెన్షన్లు పెంచాలని గ్రామ పంచాయతీల ముందు ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** మానవతావాది ఎంమ్మార్పిఎస్ విహెచ్పీఎస్ సిహెచ్పుఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు, 6000/- వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, నేత కార్మికులకు రూ,,4000/- పెన్షన్ పెంచాలి అన్ని డిమాండ్ చేస్తూ... కొత్త వారికి పెన్షన్లు వెంటనే మంజూరీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలంలోని ఆత్మకూర్ (ఎం), మొరిపిరాల, సింగారం, పల్లెర్ల, ఖప్రాయపల్లి, టి రేపాక గ్రామాలతో పాటు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలాయల ముందు పెన్షన్ దారులతో ముట్టడి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం స్థానిక గ్రామ పంచాయతీలలో పెన్షన్ దారుల డిమాండ్స్తో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, విహెచ్పీఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్, విహెచ్పీఎస్ నాయకులు మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి, ముప్పిడి స్వామి,జామ సుధాకర్, రాగీరు లింగయ్య గౌడ్, కొల్లా స్వామి రెడ్డి,పుట్టల యాదగిరి, బత్తుల స్వామి యాదవ్, సామ నర్సింహ్మా రెడ్డి, వంగరి బుచ్చి రాములు పద్మశాలి, మందుల లక్ష్మయ్య, గట్టు యాదగిరి, పబ్బతి అండమ్మ, ముత్యం పరదేశీ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య, తదితర పెన్షన్ దారులు పాల్గొన్నారు.



# వార్తల సేకరణలో గాయపడిన జర్నలిస్టు మల్లికార్జున

### • తోటి జర్నలిస్టుల పరామర్శ...త్వరగా కోలుకుని మళ్లీ వృత్తిలోకి రావాలని ఆకాంక్షించారు.



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** వృత్తి ధర్మం కోసం ఎప్పుడూ ముందుండే జర్నలిస్టులు చాలా సార్లు ప్రమాదాలను ఎదుర్కొంటారు. అలాంటి ఘటనలో షాద్‌నగర్‌కు చెందిన జర్నలిస్టు మల్లికార్జున వార్తల సేకరణ సందర్భంగా ప్రమాదవశాత్తూ తీవ్రంగా గాయపడి, చేతికి శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. **పరామర్శకు చేరుకున్న తోటి జర్నలిస్టులు** ఈ సమాచారం తెలిసిన వెంటనే స్థానిక జర్నలిస్టులు, రిపోర్టర్లు ఆయనను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.త్వరగా కోలుకుని మళ్లీ వృత్తిలోకి రావాలని ఆకాంక్షించారు.పత్రికా రంగం అనేది కేవలం వార్తల సేకరణ కాదని, ప్రజల కోసం పోరాటమేనని తోటి జర్నలిస్టులు వ్యాఖ్యానించారు.సమాజ సమస్యలను వెలుగులోకి తేవడంలో మల్లికార్జున ఎప్పుడూ ముందుంటారు. అలాంటి సహచరుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భైరమోని మహేష్, వార్త సురేష్, ఆవుల రమేష్, ఎస్ బి బాలు , శంకర్, సురేందర్, వానరసి జగన్ పాల్గొన్నారు.

# స్థానికంలో సదరన్ క్యాంపు ఏర్పాటు నిర్ణయం అభినందనీయం

### • ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎన్పిఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి




**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 20:** స్థానిక ప్రజల సౌకర్యార్థం దివ్యాంగుల కోసం సదరన్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్పిఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి అన్నారు.ఇప్పటివరకు సుదూర ప్రాంతాలకు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ఇకపై ఆ ఇబ్బందులు తొలగనున్నాయని ఆయన పేర్కొన్నారు.అక్టోబర్ నెలలోనే ఈ క్యాంపు అందుబాటులోకి రానున్నదని శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని, ప్రజల తరఫున తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భుజంగ రెడ్డి అన్నారు.ప్రాంత ప్రజలు,ముఖ్యంగా దివ్యాంగులు ఇకపై దూరప్రాంతాలకు వెళ్లకుండానే సులభంగా సదరన్ క్యాంపులో సేవలు పొందగలరని ఆయన అన్నారు.అలాగే పెన్షన్ పెంపు అంశాన్ని కూడా త్వరలో అమలు అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని భుజంగారెడ్డి అన్నారు. అలాగే ఆర్థిక రుణాలు, ఉప పరికరాలు, విద్య వైద్యం, ఉచిత బస్సు సౌకర్యం, అంతోదయ కార్డులు తదితర అంశాలను తీర్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు...దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అందరూ క్యాంపుకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# మోడీ 75వ జన్మదినం సందర్భంగా స్వస్త్ నారీ....సశక్త్ పరివార్ పక్ష సేవ కార్యక్రమం

### • బాలికల పాఠశాలలో విద్యార్థినులకు చిత్రలేఖన పోటీలు...బహుమతుల ప్రధానం • కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని, భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పక్ష సేవా కార్యక్రమాల భాగంగా "స్వస్త్ నారీ %-% సశక్త్ పరివార్" హెల్త్ క్యాంపు షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ క్యాంపులో అనేక మంది పట్టణ ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు.అదేవిధంగా, షాద్ నగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రవీణ, బాస సుధామధురి ఆధ్వర్యంలో బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే దేపల్లి అశోక్ గౌడ్, అమడాపురం నరసింహ గౌడ్, ప్యాట అశోక్, మాల్చాలం మురళి, మఠం ఋషీకేశ్, హరిభూషణ్ పటేల్, లక్ష్మీకాంత్ రెడ్డి, జంబుల నర్సిములు, మాల్చాలం రాము, అడ్వకేట్ శ్యాంసుందర్, కాసోజు శివ, పద్మ కృష్ణ, రంగన్న గౌడ్ మరియు పలువురు నాయకులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.పోటీలో 75 మంది విద్యార్థులు పాల్గొని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ విభాగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ఆపరేషన్ సింధూరం, స్వచ్ఛ భారత్, వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన చిత్రాలు రూపొందించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మనళిని మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక అవగాహన పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి పాల్గొన్న విద్యార్థి ఉత్సాహపరచబడే విధంగా బహుమతులు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా మోర్చాకు మరియు ఉపాధ్యాయ బృందానికి స్థానిక నాయకులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.




# మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే శంకర్

### • నిండు నూరేళ్లు వర్ధిల్లాలి... మరిన్ని సామాజిక సేవలు అందించాలి.



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** కాంగ్రెస్ యువ నేత అందరి ఆత్మీయ నేస్తం జెట్ట మహేందర్ కు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించారు. సామాజిక బాధ్యత మరిన్ని సేవలు అందించేందుకు యువత ముందుకు రావాలన్నారు. జన్మదినశుభాకాంక్షలుసేవాకార్యక్రమాల్లోచేపట్టాలని సూచించారు.

# ఎలికట్ట అంబా భవాని మాతా నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

### • ఎంపీలు, డీకే అరుణమ్మ ను" ఈటెల రాజేందర్ ను కలిసి ఆహ్వానించిన బీజేపీ నాయకులు • ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** దేవి నవరాత్రి ఉత్సవాలో బాగంగా ఎలికట్ట శ్రీ అంబా భవాని మాతా దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఆలయ చైర్మన్ మరియు పాలకవర్గం తో కలిసి బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ఎంపీలు డీకే అరుణమ్మ కి " మరియు ఈటెల రాజేందర్ గారికి ఆహ్వాన పత్రికలు అందజేసి వారిని నవరాత్రి ఉత్సవాలలో తప్పకుండా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసినట్టు తెలియజేశారు.

# ములుగు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో లీకేజీ సమస్య





**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 20:** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓపీ క్యూ లైన్ వద్ద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పై అంతస్తుల్లోని మరుగుదొడ్ల నుంచి నీరు లీకై గ్రౌండ్ ఫ్లోర్లోని ఓపీ క్యూ లైన్ వద్ద లీకవుతుండటంతో లైన్లో నిల్చున్న రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాటి నుంచి వచ్చే దుర్వాసనను తట్టుకోలేకపోతున్నామని రోగులు చెబుతున్నారు. అధికారులు స్పందించి లీకేజీ సమస్యను అరికట్టాలని కోరుతున్నారు.

# ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన అధ్యక్షుడిగా అంకం శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శిగా సుల్తాన్ శ్రీనివాస్,కోశాధికారి చింతకింది కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు చింతకింది చంద్రశేఖర్,గోట్టి పాములు నర్సింహులు,గౌరవ అధ్యక్షులు చింతకింది మురహరి (రాష్ట్ర ఇసి నెంబర్),గౌరవ సలహాదారులు మొరిగాడి లక్ష్మయ్యగౌడ్, చింతకింది వెంకటయ్య, సహాయ కార్యదర్శి అంకం పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామీణ వైద్యుల నూతన కమిటీని పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మచ్చ వెంకటయ్య మృతదేహానికి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మచ్చ వెంకటయ్య గురువారం రోజు రాత్రి గుండెపోటుతో మరణించడంతో వారి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు అజిముద్దీన్,రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్,మాజీ ఎంపిటిసి సుంకరి పరుశురాములు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య,టిఆర్ఎస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,ఏనుగు వెంకట్ రెడ్డి,వార్డు మెంబర్ గజ్జెల్లి పరశురాములు, సుంకరి పరుశరాములు, కొత్తపెల్లి నరసయ్య,గజ్జెల్లి జానీ,కొత్తపల్లి శంకరయ్య, పాల్గొన్నారు.

## సేవా పక్షంలో భాగంగా రామాలయంలో స్వచ్ఛభారత్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా 15 రోజులపాటు (సేవా కార్యక్రమం) సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల ఎస్సీ మోర్చా నాయకులు కొంపెల్లి గణేష్ ఆధ్వర్యంలో మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామం లో శ్రీ రామాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసుధన్ యాదవ్ మరియు సేవ పక్వాడ ప్రోగ్రాం కన్వీనర్ నార్సింగ్ మహేష్ ,యాదాద్రి జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నరసయ్య,జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల జడ్పిటిసి,ప్రబారి పోచం సోమయ్య, చింతల నర్సిరెడ్డి, నవీన్, గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం తనిఖీ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి ఆలేరు తహశీల్దార్ కార్యాలయము తనీకీ నిర్వహించారు. అలాగే ఓటరు జాబితా తయారు గురించి కార్యాలయ సిబ్బందికి, బిఎల్ఓ లకి తగు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, కార్యాలయం సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాల్ శ్రావణ్ జన్మదిన వేడుకలు

### పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

### ప్రముఖులు పలువురు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20: హనుమకొండ జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు అక్కినపల్లి చందన వేణుగోపాల్, బచ్చు శ్రావణి శ్రావణ్ జన్మదిన



వేడుకలు కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. ము ందుగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థన చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జన్మదిన సందర్భంగా మమ్మల్ని ఆశీర్వదించి ఫోన్ ద్వారా మెసేజ్ ద్వారా మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహ ప్రహరీ గోడకి వెంటనే ప్రభుత్వం గేటును ఏర్పాటు చేయాలి

- బీసీ బాలికల వసతి గృహ భవనానికి మరమ్మతులు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఉన్న బాలికల వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా హాస్టల్లో లోపలికి ఎవరు రాకుండా రక్షణగా ఉండేందుకు ప్రహరీ గోడకు గేటు నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా హాస్టల్లో వాన వస్తే రాత్రంతా పిల్లలంతా నిద్రపోకుండా హాస్టల్ అంతా కురుస్తా ఉంటే గిన్నెలు పెట్టి కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. పేద పిల్లల హాస్టల్లో చదువుతూ.. ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశతో పేద తల్లిదండ్రులు హాస్టల్లో చేరుస్తే ప్రభుత్వం విద్యారంగం పట్ల పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నది. తక్షణమే ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి. ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేరుకే ఆర్భాటంగా పాఠశాలల గురుకులాల సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి వైపు ప్రభుత్వం నడుస్తావున్నది మాది ప్రజా ప్రభుత్వం అని పేరుకే చెప్తా ఉన్న వాస్తవానికి ఇక్కడ పరిస్థితి ప్రభుత్వం చెప్పిన దానికి వ్యతిరేకంగా ఉన్నది.ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించి ఈ విద్యా వ్యవస్థను కింది నుండి పై ఉన్నత విద్య వరకు రివ్యూ నిర్వహించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే ఆత్మకూరు ఎం బీసీ హాస్టల్ ను సందర్శించి అక్కడ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని అన్ని గురుకులాలకు సంక్షేమ వసతి గృహాలకు మార్చి నెల నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కాస్మోటిక్ బిల్లులు విడుదల కాలేదు. వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జ్యోతిబాస్, రాజు,నవ్య,కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు డగ్స్ మద్యం బాల్య వివాహాలు పైన అవగాహన కార్యక్రమం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యాదాద్రి భువనగిరిలో జిల్లా వారి ఆదేశాలనుసారం మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో శనివారం రోజున ప్రిన్సిపాల్ జగదీష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మద్యపానం చైల్డ్ మ్యారేజ్ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఉండాలని చట్టాలపై అవగాహన చేసుకోవాలని లీగల్ గురించి తెలుసుకోవాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేసి ఇన్ఫర్మేషన్ తెలుసుకోవచ్చని లీగల్ సెల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం తెలిపారు.

## చేయూత పెన్షన్లు పెంచాలని కొత్తవారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్‌తో మున్సిపల్ కార్యాలయం ముట్టడి




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగులకు 6000 రూపాయలను వృద్ధులకు,వితంతువులకు,బీడీ,చేనేత కార్మికులకు,ఒంటరి మహిళాలకు 4000 రూపాయలను,కిడ్నీ బాధితులకు హెచ్ఐవీ బాధితులకు మరియు కండరాలు క్షీణించిన వారికీ 15000 రూపాయలను చేయూత పెన్షన్ లు పెంచాలని కొత్త వారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ తో యాదగిరిగుట్ట మునిసిపల్ కార్యాలయం ముట్టడితో పాటు మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మండల ఇంచార్జి బూడిద జానీ మాదిగ, విహెచ్పీఎస్ నాయకులు హరి నాయక్,ఆకుల సత్తయ్య యాదవ్,విశ్వేశ్వరవు,బిట్టు స్వరూప,బిట్టు ఎల్లమ్మ,పి సత్తయ్య,పి సదానందం,బిట్టు బాలకృష్ణ,కె స్వామి,బిట్టు నరసింహ,బిట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు స్వాగతం పలికిన ఆలేరు ఉద్యమకారులు




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:తెలంగాణ రాజధాని హైదరాబాదు నుండి రాష్ట్రంలో ఉన్న 584 మండలాల బస్సు యాత్ర నిర్వహిస్తున్న ఉద్యమ కారులకు ఘనంగా స్వాగతం పలికిన ఆలేరు మలిదశ ఉద్యమకారులు. ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు చామ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు ఏమీ చేయలేదని నేటి ప్రభుత్వం ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని ఎన్నికల హామీల్లో హామీ ఇచ్చారు. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా పెన్షన్ హెల్త్ కార్డు తదితర హామీలను నెరవేర్చాలని రాష్ట్రంలో ఉన్న 584 మండలాలను ఉద్యమ కారులను ఐక్యం చేస్తున్నామని ఈ ఐక్యతలో భాగంగానే శనివారం రోజున ఆలేరు నియోజకవర్గ కేంద్రంకు రావడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మోరిగాడి వెంకటేష్, కో -కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్,ఉద్యమ నాయకులు ఆడెపు బాలస్వామి, పద్మ సుదర్శన్, మోరిగాడి అశోక్, రచ్చ రామ్ నర్సయ్య, కుడికాల భాను, బందెల విష్ణు, ఏ భాస్కర్, సిద్ధులు,నీలయ్య,మందుల కృష్ణ, బస్సు యాత్ర బృందం శీలం స్వామి, బట్టు రామచంద్రయ్య, చాంద్ పాషా,చంద్ర భాను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి జిల్లాల బుచ్చిరెడ్డి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామ పంచాయతీ మధిర కాల్వపల్లి గ్రామానికి చెందిన జిల్లాల రోహిత్ రెడ్డి తండ్రి కి.శేలు జిల్లాల బుచ్చి రెడ్డి( రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ )దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, భాషబోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రా రెడ్డి, కోరే బిక్షపతి, లగ్గాని రమేష్, మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, ఏనుగు అంజి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు, కొడిమల యాదగిరి, సప్పిడి పురుషోత్తం రెడ్డి, సత్తయ్య, దయాకర్, బద్దం మధుసూదన్ రెడ్డి, పి శంతన్ రాజు, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందించే సేవలు అభినందనీయమని ఎస్ఎంసి మాజీ చైర్మన్ బొట్ల నగేష్ అన్నారు. శనివారం మండలం లోని చందేపల్లి ప్రాథమిక పాఠశాలలో దాత రాగిరి రితీష్ అందించిన స్పోర్ట్స్ యూనిఫామ్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కల్పిస్తున్న సేవలను వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. అనంతరం దాత రాగిరి రితీష్ ను ఎస్ఎంసి మాజీ చైర్మన్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి నరేందర్, ఉపాధ్యాయురాలు మదూరి విజయ, మను శ్రీ,తల్లిదండ్రులు శ్రీనివాస్, లక్ష్మి ప్రసన్న,జయంతి, సుమ, స్వప్న పాల్గొన్నారు.

## ప్రజల సంరక్షణ కొరకు వీధి కుక్కలను పట్టిస్తున్న మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో గత కొన్ని రోజుల నుండి విపరీతమైన వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల వార్డులోని పాఠశాల విద్యార్థులను మరియు వయోవృద్ధులను చిన్నారులను మహిళలను వీధి కుక్కలు కరవడం వల్ల చాలామందికి తీవ్రమైన గాయాలయి అనారోగ్యాలకు గురి కావడం జరిగింది. శనివారం రోజున భువనగిరి పురపాలక సంఘం సహకారంతో ప్రజల సంరక్షణ కొరకు మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో వీధి కుక్కలను పట్టించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ పట్టణంలోని వీధి కుక్కలు విపరీతంగా విచ్చలవిడిగా అమాయకులైన విద్యార్థులపై వయోవృద్ధులపై చిన్నారులపై ఎగబడి కరవడంతో ఎంతోమంది కుక్క కాట్లతో గాయాలపాలుకు గురికావడం జరుగుతుంది.మున్సిపల్ కమిషనర్ రామలింగంకి ఇట్టి సమస్యలపై తెలియజేసిన వెంటనే మున్సిపల్ వారు ప్రత్యేక చొరవతో శనివారంరోజు 23వ వార్డులోని విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరిగింది. వీధి కుక్కలను శాశ్వతంగా ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో సంచరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల పక్షాన ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె నరేందర్, గేద వినయ్, భూషపాక ప్రవీణ్, జంగిటి లక్ష్మయ్య, ఉడుత ప్రసాద్, బర్రె ప్రభాకర్, సంపత్, గోపి,బాబు,నవీన్ ,రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బతుకమ్మ వేడుకలు



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20: షాద్‌నగర్ పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్సై ప్రణయ్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. బతుకమ్మ ఉత్సవాలు మన సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబిస్తాయని, చిన్న వయస్సులోనే పిల్లలు ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఆనందకరమని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ ...బతుకమ్మ పండుగ తెలంగాణ గర్వకారణం. ఈ పండుగ ద్వారా విద్యార్థుల్లో సాంప్రదాయ విలువలు, ఐకమత్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు బతుకమ్మలను అందంగా అలంకరించి పాటలతో, నృత్యాలతో సందడి చేశారు. పాఠశాల బృందం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. చివరగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం సెప్టెంబర్ 5న డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినం పురస్కరించుకొని శనివారం రోజున మండలంలోని 12 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయము ఆత్మకూరు ఎం నందు సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వి.లావణ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తాము ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి గురువులె కారణమని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల తరువాత మొదటి గురువు ఉపాధ్యాయుడే అని తమ దగ్గర విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని స్థిరపడి నప్పుడు మొదటగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రావు, వెంకట్రామిరెడ్డి,ఎంపిఓ జె.పద్మావతి,ఎంపిపి కార్యాలయం సూపర్ఇండెంట్ ఏ. లోకేశ్వర్ రెడ్డి మండలంలోని ఉపాధ్యాయ సంఘ బాద్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం బాధితుల పక్షాన నిలబడండి

**నూతనంగా ఎన్నికైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సబియా సుల్తానా, చంద్రశేఖర్ రెడ్డి**

**పలువురు న్యాయవాదులను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** న్యాయస్థానంలో బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం పొందే విధంగా కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాపు కార్యాలయంలో ఫోక్సొ కొట్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, 16వ అదనపు సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చంద్రశేఖర్ రెడ్డి తదితర స్థానిక సీనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం నూతనంగా ఎంపికైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సబియా సుల్తానా చంద్రశేఖర్ రెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక న్యాయవాదులు రఘునాథ్ శర్మ మంగుమోహన్రావు ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్ తదితరులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. న్యారంగంలో ఎల్లవేళలా బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేకూరేలా స్వాంతన చేకూర్చాలని కోరారు. న్యాయం ఎంతో విలువైనదని దానిని పైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం దక్కేవరకు పోరడాల్సిన అవసరం ఉంటుందన్నారు. షాద్ నగర్ న్యాయస్థానంలో ఎన్నో ఏళ్లుగా నాణ్యమైన న్యాయ సేవలు అందిస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిన సబియా సుల్తానా, చంద్రశేఖర్ రెడ్డిలకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా ప్రభుత్వం అవకాశం కల్పించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సైతం ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు రఘునాథ్ శర్మ మంగు మోహన్ రావు ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అగనూరు బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, ఆలియా సుల్తానా, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ మల్లికార్జున్‌కు పరామర్శ

**పరామర్శించిన ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి**

**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లికార్జున్ కు పరామర్శ**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** స్థానిక రిపోర్టర్ మల్లికార్జున్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి రిపోర్టర్ మల్లికార్జున్ ను పట్టణ స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిలో పరమార్శించారు. ఈ సందర్భంగా ప్రయాణ సమయల్లో జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను గమనిస్తూ ప్రయాణం చేయాలని మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి కౌశల్య శంకర్, పిల్లి శారద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, బిక్షపతి, పల్లె రఘునాథ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి తదితరులు ప్రమార్శించారు.

# హిప్పోకాంపస్ స్కూల్ రంగాపూరు నందు నేషనల్ యూత్ పార్లమెంట్ స్కీమ్




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** హిప్పోకాంపస్ స్కూలు నందు నేషనల్ యూత్ పార్లమెంట్ స్కీమ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వాదన, ప్రసంగ నైపుణ్యాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథి శ్రీ శంకర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, తెలివైన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు మరియు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. లలితా రెడ్డి (వైస్ ప్రెసిడెంట్, ), శ్రీమతి పూజా రామ్‌చందాని (సీనియర్ అకడమిక్ కన్సల్టెంట్, ) ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీమతి జి. జయశ్రీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు కూడా పాల్గొని విజయవంతం చేశారు

# సెయింట్ థెరిస్సా హై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**- పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని హైస్కూల్లో మాలోతు దేవేందర్ నాయక్, ముత్తినేని రమేష్, ఊడుగుల శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సెయింట్ థెరిస్సా హై స్కూల్లో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి ఆచార సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తెలంగాణ బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నాటి తరమే కాకుండా నేటి తరం భవిష్యత్ తరాలకు,కూడా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు కాకుండా పాఠశాల ఆవరణంలో విద్యార్థినీ,విద్యార్థులకు తెలియజేసే విధంగా కొనసాగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆట పాటలతో బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా హైస్కూల్ డైరెక్టర్ మేడం చల్లా మమత రెడ్డి, ఉపాధ్యాయినీలు నాగజ్యోతి,(అమ్ములు) కె,మౌనిక వార్డెన్ ,శ్రావణి,లావణ్య, మౌనిక,శ్రావణి,పుష్పలత అక్క, స్వప్న, కవిత, రచన,అర్చన,యామిని, ఆయమ్మ సుగుణమ్మ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత సరైన ప్రణాళిక,పట్టుదలతో వ్యాపారంలో రాణించాలి

**● తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ● షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** యువత వ్యాపారంలో సరైన ప్రణాళిక,పట్టుదలతో నిరంతర కృషితో సమాజంలోని మార్పులను గమనిస్తూ వాటికనుగుణంగా మెలకువలు పాటిస్తూ వ్యాపార రంగంలో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా తిరుమల డిజిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు,జూపల్లి కౌశల్య శంకర్,పిల్లి శారద శేఖర్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,పాపి రెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,పల్లె రఘునాథ్ రెడ్డి,శేరి శ్రీనివాస్ రెడ్డి,జయంత్ రెడ్డి,దినేష్ సాగర్, చందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట మహేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ,నియోజకవర్గం ప్రజలు అభిమానులు, కార్యకర్తలు**






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** మంచి మనసున్న వ్యక్తి పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన వ్యక్తి గ్రామ యువకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, రాజకీయాలలో స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వీరాభిమణి, పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న నందిగామ మండలనికి చెందిన యువ నాయకులు మోత్కుల గూడ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు జెట్ట మహేందర్ కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ నందిగామ మండలం నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

# రిపోర్టర్ మల్లికార్జున్‌ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు..

**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లికార్జున్ ను పరామర్శ**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 20:** షాద్ నగర్ లో ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసుపత్రి పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడి షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ మల్లికార్జున్ జర్నలిస్టులు ఎండి ఖాజా పాషా (కేపీ), టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్, కస్తూరి రంగనాథ్, నరసింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీ ప్రస్తుత పరిస్థితిని ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు ఆనంద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని మల్లికార్జున్ కు సూచించారు. జర్నలిస్టులు వరుసగా గాయాల పాలు అవుతుండడం బాధాకరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మల్లికార్జున్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా అనేక సందర్భాల్లో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా తగిన సహకారం అందించాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు.



# శ్రీకాంత్ (అసిస్టెంట్ లైన్మెన్) సన్మానించిన విద్యుత్ శాఖ జిల్లా అధికారి సుధీర్ కుమార్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** ప్రజలకు మరియు రైతులకు కరెంట్ సకాలంలో ఇవ్వాలనే చిత్తశుద్ధి బీదన శ్రీకాంత్ (ఆలేరు అసిస్టెంట్ లైన్మెన్ విద్యుత్ సంస్థకే వన్నె తెచ్చే విధంగా ఉందని మీలాంటి నిర్భయస్తులు మన సంస్థలో పనిచేయడం గర్వకారణం అని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ శాఖ జిల్లా అధికారి రాయరాల సుధీర్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొలనుపాకలోని మల్లన్న కుంట చేరువులు నిండిన నీళ్లను ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరాలో టెక్నికల్ లోపాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించినందుకు శ్రీకాంత్ ను రైతులు విద్యుత్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్,సెక్రెటరీ రేఖల బాల నరసింహ,వర్కింగ్ ప్రెసిడెంట్ సంకూరి సిద్ధి లింగం,జిల్లా ట్రెజరర్ యేసు శ్రీనివాస్ మరియు ఇతర నాయకులు,అధికారులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా వివిధ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు






**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, హై స్కూల్ సెంటర్లలో ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు, బి జాన్, ఉపాధ్యాయులు బిక్షపతి, ఐలయ్య, భారతి ,మాలతి, కుమార్, రాజేందర్ తదితరులు విద్యార్థిని లచే బతకమ్మ ఆటలు ఆడించారు. వారితోపాటు మహిళా ఉపాధ్యాయులు కూడా ముందస్తు బతుకమ్మ వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా రంగారావు, జాన్, బిక్షపతి ,ఐలయ్య, లు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో పువ్వుల నే పూజించే సంస్కృతి మనదని ఇది దేశంలో గాని ప్రపంచంలో గాని ఎక్కడ లేదని ఈ సంస్కృతిని తరతరాలు గుర్తుంచుకునే మాదిరిగా ప్రభుత్వ ఆదేశాలతో భావితరాల విద్యార్థిని విద్యార్థులకు ఈ ముందస్తు బతుకమ్మతో గుర్తుండిపోయేలా నిర్వహిస్తున్నామని వారు అన్నారు.

# జర్నలిస్ట్ మల్లికార్జున్ త్వరగా కోలుకోవాలి: బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి

**- చికిత్స పొందుతున్న మల్లికార్జున్‌ను పరామర్శించిన పీవీఆర్**

**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 20:** ఇటీవల స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఒక కార్యక్రమాన్ని కవరేజ్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గాయపడిన జర్నలిస్ట్ మల్లికార్జున్ కు శుక్రవారం శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి శనివారం ఉదయం ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ మల్లికార్జున్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, ఇలాంటి క్లిష్ట సమయంలో మనోధైర్యాన్ని కోల్పోవద్దని మల్లికార్జున్ కు సూచించారు. అనంతరం వైద్యులతో మల్లికార్జున్ శస్త్ర చికిత్స వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పరామర్శించిన వారిలో బిజెపి నేతలు, జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.



## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మీ, ప్రజల మనిషి రాజన్న దంపతులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు గాంధీ పార్క్ ఆవరణలో ట్రినిటీ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి కోమటిరెడ్డి లక్ష్మీ రాజాగోపాల్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్**

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 20:** రామన్నపేట మండల ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ శుభాకాంక్షలు తెలిపినారు బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు చాలా గొప్ప పండుగని ఆడపడుచులు అందరూ కలిసి తమకు ఇష్టమైన గౌరమ్మ తల్లి పాటలు పాడుతూ ఆ బతుకమ్మ తల్లిని మనస్ఫూర్తిగా కొలుస్తారు గ్రామంలో ఉన్న ప్రజలు చాలా ఆనందంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ బతుకమ్మ తల్లిని కొలుస్తారు ఇంత గొప్ప పండుగ అయిన బతుకమ్మ తల్లి పండుగను రామన్నపేట మండల ప్రజలు పరిసర గ్రామ ప్రజలు మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు

## పాపన్నపేటలో ముఖ్యమంత్రి మైనార్టీ శాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం






**తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 20:** మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం నాడు పాలాభిషేకం చేయడం జరిగిందిమైనార్టీల సంక్షేమం కోసం మొదలు పెట్టిన "ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన" మరియు "రేవంతన్న కా సహారా" పథకాలు పెట్టినందుకు ముఖ్యమంత్రిధన్యవాదాలు తెలుపుతూ దూదేకుల కులస్తులు గడిచిన 10 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా దూదేకుల కులస్తులను గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపన్న పోలేవని దూదేకుల కులస్తులు ఆరోపించారు, తమను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, మరియు ఈ సంవత్సరం 30 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,దూదేకుల జహంగీర్ దూదేకుల యాదుల్ పాషా దూదేకుల దూదేకుల పాషా, దూదేకుల పాషా, దూదేకుల తాజుద్దీన్, దూదేకుల అఫ్జల్, సద్దాం హుస్సేన్, దూదేకుల ఖాజా పాషా, మొహమ్మద్ తబ్రేస్ తదితరులు పాల్గొన్నారు

## ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి. కిరణ్ కుమార్








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్20:** ఆయుర్వేద వైద్య విధానాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి, మహబూబాబాద్ జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ అన్నారు. ఈ నెల 23న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం థొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక గురుకుల పాఠశాలలో ఇటీవల నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు డాక్టర్ కిరణ్ కుమార్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థినులకు ఆయుర్వేదం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మరొక కార్యక్రమంలో భాగంగా, 'స్వస్థ నారి – స్వశక్తి పరివార్' అనే కార్యక్రమం కింద మహిళలు, బాలికల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సలహాలు అందించి, ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య సేవల ద్వారా మొత్తం 51 మంది మహిళలు, బాలికలు లబ్ధి పొందారని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు.

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

- ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగ
- ఏకశిలా స్కూల్ లో ముందస్తు బతుకమ్మ ఘనంగా వేడుకలు
- ముఖ్యఅతిథిగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 20:** పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. ఐనవోలు మండలంలోని ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యండి. బాబా ఆధ్వర్యంలో బతుకమ్మ లోగోను పూలతో ఆవిష్కరించారు. అనంతరం దాని చుట్టూ బతుకమ్మ లను ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతి వరప్రసాదంగా బతుకమ్మ పండుగను భావిస్తారన్నారు. ఆడపడుచులకు ఈ పండుగ ప్రత్యేకమని అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దల అమావాస్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 20:** మహాలయం అంటే గొప్ప వినాశనం లేదా మరణం అని అర్థం. మహాలయం అంటే గొప్పగా లయం కావడం. భాద్రపద మాసం కృష్ణపక్ష అమావాస్యకు "మహాలయ అమావాస్య" అని పేరు. దీనినే వాడుకలో పెద్దల అమావాస్య అని కూడా అంటారు. పితృదేవతల పూజలకు కేటాయించిన ఉత్కృష్టమైన రోజు కనుకనే ఆ పేరు వచ్చింది. భాద్రపద మాసంలోని కృష్ణ పక్షాన్ని మహాలయ పక్షం అని, ఆ పక్షంలోని చివరి రోజు కనుక మహాలయ అమావాస్య అని చెప్పారు. మహాలయ పక్షానికి పితృపక్షమని పేరు. పితృదేవతలను శోభన దేవతలు అని కూడా అంటారు. వీరు ఎప్పుడూ శుభం కలగాలని ఆశీర్వదిస్తుంటారు. అటువంటి పితృదేవతలకు తర్పణాలు వదలడం, శ్రాద్ధవిధులు నిర్వహించడం, పిండప్రదానాలు చేయడం, వంటి పితృపూజలు ఆచరించే పక్షం కనుక "పితృపక్షం" అనే పేరు వచ్చింది. అయితే ఈ కాలం చెడు కాలం అని శుభకార్యాలకు పనికి రాదని శాస్త్ర వచనం. పితృదేవతలకు శ్రాద్ధ విధులు మహాలయ పక్షంలోను. మహాలయ అమావాస్య నాడు నిర్వహించడం. వెనుకు కథ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం దేవదానవుల మధ్య భీకరమైన యుద్ధం జరిగింది. ఈ యుద్ధం భాద్రపద కృష్ణ పక్ష పాడ్యమినాడు మొదలై అమావాస్య వరకూ పదిహేను రోజులు జరిగింది. యుద్ధంలో దేవతల బలం క్షీణించింది. రాక్షసులు విజృంభించారు. యుద్ధంలో అనేకమంది మహర్షులు, మునులు, యతులు మృతిచెందారు. ఆయా వీరులు మృతి చెందిన రోజులకు యతిమహాలయం, శస్త్రహతమహాలయం అని పేర్లు ఏర్పడ్డాయి. అమావాస్య నాటికి దేవతలందరూ పూర్తిగా ఓడిపోయి అమరావతికి వెనుదిరిగారు. ఈ పక్షం రోజుల్లో ఎవరెవరు చనిపోయిన తిథి రోజు వారికి శ్రాద్ధ విధులు నిర్వహించడంతోపాటు అందరికీ అమావాస్యనాడు. శ్రాద్ధ విధులు నిర్వహించారు. అప్పటినుండి మహాలయ పక్షంలోనూ, మహాలయ అమావాస్య నాడు పితృదేవతల ఆరాధన మొదలైంది. కన్య,తులా రాశుల్లో సూర్య భగవానుడు ఉన్న సమయంలో ప్రేతపురి శూన్యంగా ఉంటుంది. ఈ సమయంలో పితృదేవతలందరూ అన్నాన్ని కోరుతూ తమ ఇండ్ల చుట్టూ తిరుగూ ఉంటారని భారతంలో చెప్పారు. కనుక అన్నం కోరి ఇంటి చుట్టూ తిరిగే పితృదేవతల ఆత్మలను సంతృప్తి పరచడం కోసం శ్రాద్ధవిధులు ఆచరించడం, పిండప్రదానాలు చేయడం, తర్పణాలు వదలడంలాంటి కర్మలు ఆచరించాలని శాస్త్రం చెపుతోంది. ఈ సమయంలో పిండప్రదానాలు చేయకపోతే మహాలయ అమావాస్య వరకూ వేచి చూసిన పితృదేవతలు అసంతృప్తితో శపించి ప్రేతపురికి వెళ్లిపోతారని చెప్పారు. మహాలయ పక్షం "దినేదినే గయాతుల్యం" అని చెప్పారు. మహాలయ పక్షంలో మరణించిన తల్లి దండ్రులు, తాత ముత్తాతలు పూర్వీకులకు శ్రాద్ధవిధులు ప్రతిరోజూ నిర్వహించాలి. ఒకవేళ ప్రతిరోజూ వీలు కానిచో తిథినాడు నిర్వహించాలి. తల్లి మరణించి తండ్రి జీవించి ఉంటే నవమినాడు తర్పణ శ్రాద్ధవిధులు నిర్వహించాలి. లేదా అమావాస్యనాడు విధిగా నిర్వహించాలి. మహాలయ అమావాస్యనాడు శ్రాద్ధవిధులు నిర్వహించడం వల్ల త్రివేణీ సంగమలోను. గయలోను శ్రాద్ధవిధులు నిర్వహించిన ఫలితం కలుగుతుంది. మహాలయ పక్షంలోని అన్ని రోజులు కానీ, లేదా ఒక్క రోజుకాని,లేదా మహాలయ అమావాస్య నాడు కానీ పితృదేవతలను ఆరాధిస్తే వారు ఒక ఏడాది పాటు సంతృప్తులవుతారు అని స్కాందపురాణంలో పేర్కొన్నారు. పితృదేవతలు సంతృప్తి చెందితే వంశాభివృద్ధి కలుగుతుంది.

## తొర్రూర్ వికాస్ పాఠశాలలో ముందస్తు ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ముఖ్యఅతిథిగా తొర్రూర్ వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 20:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ. సంబరాలు అంబురన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేరుస్తూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మలు ఒక చోట చేర్చి అనేక రకాల గీతాలతో బతుకమ్మ చుట్టూ ప్రదర్శన నృత్యాలు చేశారు. అనంతరం పోయిరా బతుకమ్మ పోయిరా మంటూ బతుకమ్మను నిమజ్జనం చేశారు. తెలంగాణ సాంప్రదాయం ప్రకృతికి, ప్రజలకి మధ్య ఉండే అనుబంధాన్ని చక్కగా తెలియజేసే పండుగ బతుకమ్మ అని ప్రపంచంలో ఎక్కడ పూలను పూలతో కొలిచే పండుగ లేదని అది మన తెలంగాణలోనే ఉందని అది మన సాంప్రదాయం సంస్కృతి అని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి, విజయభాస్కర్, శ్రీలత, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్,నాగరాజు,ఉప ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకై ఎదురుచూస్తున్న ఇండ్లు లేని నిరుపేదలు

**సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 2వ రోజు బతుకమ్మలతో నిరసన**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 20:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని గోపలగిరి రోడ్డులోని రెండు పడకగదుల ఇండ్ల పంపిణీకై ఇల్లు లేని నిరుపేదలు ఎదురుచూస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు అన్నారు. శనివారం రెండు పడక గదుల ఇండ్ల వద్ద 2వ రోజు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమ అనంతరం సిపిఎం టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన బొల్లం అశోక్ ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ. గోపులగిరి రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తయి మూడు సంవత్సరాలు దాటితున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకుండా గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిందని ప్రస్తుత ప్రభుత్వాన్ని గెలిపించి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ ఇండ్లను పంచకుండా కాలయాపన చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత వంద రోజుల క్రితం 45 రోజుల గడువు కోరిన అధికారులు నేటికీ వంద రోజులు దాటిందని పంపిణీ చేయకుండా అధికారులు కూడా రాజకీయ నాయకులు చేసిన వాగ్దానాలే చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యురాలు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు దసరా లోపు ఇండ్లు పంచాలని కోరారు. లేనియెడల దసరా రోజు ఇండ్లలోకి వస్తామని చెబుతున్న మాటను మేము నిజం చేసి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, దొమ్మటి సోమయ్య, ఇండ్లు లేని పేదలు కుర్ర వరలక్ష్మి, శోభారాణి, అమీనా, శ్రీలత, ధర్మన్న, గడ్డల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న పేట జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగత కార్యక్రమం




**తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 20:** మండల కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు మరియు అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ నర్సింలు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నిష్ణాతులైన అధ్యాపకులు, డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని రకాలైన వనరులు అందుబాటులో ఉన్నాయని కావున మండల పరిధిలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ అనేది కీలకమైన స్థాయి అని ఈ దశలో మనం చేసే కృషి ద్వారానే మన భవిష్యత్తు నిర్ణయించబడుతుంది అని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సైతం కళాశాల పట్ల తమకు గల అనుభవాలు, అనుభూతులు పంచుకున్నారు. తర్వాత విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కార్యక్రమాన్ని ఉత్తేజ పరిచారు. ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సతీష్, శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, రమేష్, సంధ్యారాణి, దేవదాసు, నవీన్ కుమార్, ప్రణీత్ రెడ్డి, మధుసూదన్ కళాశాల సిబ్బంది రాజు, జగదీశ్, నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

